సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
గురువారం 13 మార్చి
2025 , పేజీలు 04
అదిలాబాద్ - మంచిర్యాల
సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

వ్యాంగుల జీవితాలను మెరుగుపరిచేందుకు

# ప్రభుత్వం కృషి



- దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

వివరాలు2లో

## వేసవిలో తాగునీటి ఇబ్బందులు
# లేకుండా చూడాలి



**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**కెరమెరి,సూర్య మేజర్ న్యూస్ :**
రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.జిల్లాలోని కెరమెరి మండలం ధనోరా వద్దగల డబ్ల్యూటీపిని సందర్శించి మిషన్ భగీరథ ఈఈ రాకేష్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రతి గ్రామానికి భగీరథ నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే స్పందించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు ఉన్న గ్రామాలను గుర్తించడంతోపాటు వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. రానున్న వేసవిలో అనుసరించాల్సిన విధానానికి సంబంధించి కిందిస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఏది ఏమైనా ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత భగీరథ అధికారులపై ఉందని తెలిపారు. వేసవి దృష్ట్యా తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను మిషన్ భగీరథ ఈఈ రాకేష్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడి లేకుండా
## ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలి



**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :**
బంగారిగూడ మోడల్ స్కూల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్నం భోజనం నాణ్యత ప్రమాణాలు, మెనూ ప్రకారం రోజు చేస్తున్న వంట, స్టోరేజ్‌ను పరిశీలించారు.మరో వారం రోజుల్లో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, ప్రతీ తరగతి గదిని పరిశీలించి పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా చదువుకోవాలని, ప్రతీ రోజూ దినచర్యలో భాగంగా ఉదయం, సాయంత్రం రివ్యూ చేసుకోవాలనీ, ప్రత్యేక తరగతులకు హాజరై,వీక్‌గా ఉన్న సబ్జెక్టుల పై దృష్టి సారించాలని అన్నారు.ఏకధాటిగా చదవకూడదని, మధ్య మధ్యలో గ్యాప్ ఇస్తూ చదవాలని అన్నారు.విద్యార్థులకు ప్రతీ అంశం పై క్షుణ్ణంగా వివరిస్తూ , అర్థమయ్యేలా బోధించి, అనంతరం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా ఆరా తీశారు. కిచెన్, స్టోర్ రూం లను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. వంట నూనె, పాలు, పండ్లు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించి, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా లేమితో కూడిన నాసిరకం బియ్యం, ఇతర ఏవైనా సరుకులు పాఠశాలకు కేటాయించబడిన సందర్భాల్లో మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని , మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

ఆసుపత్రికి వచ్చే ప్రజలకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**బెల్లంపల్లి, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్:**
ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనారోగ్య సమస్యలతో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా



కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వంద పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు,మందుల నిల్వలు, రిజిస్టర్లు, ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. మిగితా2లో

సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలను

# పూర్తిగా రూపుమాపాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- పిప్పర్ వాడ,పెన్ గంగా,బోరజ్ చెక్పోస్టులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాకు నూతనంగా విచ్చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తనదైన శైలిలో జిల్లాలో ఆకస్మిక పర్యటనలతో పోలీసు యంత్రాంగం చేస్తున్న విధులను పరిశీలిస్తున్నరు.ఈ సందర్భంగా బుధవారం జైనథ్ పోలీస్ స్టేషన్నుసర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది చేస్తున్న విధులను, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ▶2లో



నడిపించిన గమ్యం..

# చేతికి అందిన లక్ష్యం..

## గ్రూప్ -2లో సత్తా చాటిన బొడ్డు తిరుపతి

**మందమర్రి, మార్చ్ 12, సూర్య మేజర్ న్యూస్.**
టీజీపీఎస్సీ మంగళవారం విడుదల చేసిన గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని ప్రాణహిత కాలనీ (షిర్కే)కు చెందిన బొడ్డు భూమయ్య- పోషక్క దంపతుల కుమారుడు బొడ్డు తిరుపతి రాష్ట్ర స్థాయిలో 77వ ర్యాంకు సాధించి మందమర్రి పేరును రాష్ట్ర స్థాయిలో తీసుకువెళ్లాడు.ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు గ్రూప్ 2 కోసం సంసిద్ధమయ్యాడు.ఉన్నత స్థాయి ఉద్యోగం చేయాలనే ఒక లక్ష్యంతో ముందుకు సాగాడు



సాధించాడు. చిన్నతనం నుంచి చదువుపై ఆసక్తి ఉన్న తిరుపతి తాజాగా వెల్లడైన గ్రూప్ 2 ఫలితాల్లో అత్యున్నత ర్యాంకు సాధించి తన సత్తా చాటుకున్నాడు.గతంలో సింగరేణి యాజమాన్యం నిర్వహించిన జేఎంఈటి పరీక్షలలో 2వ ర్యాంకు సాధించి సింగరేణిలో ఉద్యోగం సాధించిన తిరుపతి సంతృప్తి లేకపోవడంతో రాజీనామా చేశాడు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం గతంలో నిర్వహించిన గ్రూప్ 4 ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించి క్యాతనపల్లి మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నాడు. సామాజిక మాధ్యమాల జోలికి వెళ్లకుండా పక్క ప్రణాళికతో కష్టపడి చదివితే విజయం దానంతట అదే వస్తుందని తిరుపతి అంటున్నాడు. ఉత్తమ ర్యాంకు సాధించడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

సూర్య
గురువారం 13 మార్చి 2025

# సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

మొదటి పేజీ తరువాయి...

వివిధ కేసుల్లో లభ్యమైన వాహనాల పై సిబ్బందిని అడిగి ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలు, మహారాష్ట్ర సరిహద్దుతో ఉన్న పోలీస్ స్టేషన్ల వివరాలు, నమోదయితున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని, రిసెప్షన్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ రికార్డులు, స్టేషన్ రికార్డులను, లాకప్, రైటర్, సాంకేతిక నిపుణుల కార్యాలయాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో మరియు ఆఫ్లైన్లో నమోదు చేస్తూ బాధితులకు సత్వర పరిష్కారాన్ని అందజేయాలని తెలిపారు. సరిహద్దు మహారాష్ట్రతో ఉన్నందున ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పూర్తిగా రూపుమాపే దిశగా నిరంతరం సక్రమంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. సుప్రసిద్ధ జైనథ్ లక్ష్మీనారాయణ ఆలయాన్ని సందర్శించి, ఆలయాన్ని కలియతిరిగి పరిశీలించి దైవ దర్శనం చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు జిల్లా ఎస్పీని సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని అందించారు. జైనథ్ పోలీస్ స్టేషన్లో వచ్చే పిప్పర్ వాడ టోల్ ప్లాజాను, పెన్గంగా వద్ద సరిహద్దును, బోరజ్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సీఐ డీ సాయినాథ్, ఎస్సై వి పురుషోత్తం, పి ఎస్ ఐ మధు కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## విద్యార్థులకు కళ్ళజోళ్ళ పంపిణీ

**ముధోల్:12మార్చ్,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని మైనార్టీ గురుకు ల పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం ఏ జబ్బర్ తెలిపారు. బుధవారం రాష్ట్ర కమిటీ పరీక్ష నిర్వహణ ద్వారా 16 మంది వి ద్యార్థులకు పరీక్షల నిర్వహించి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందన్నా రు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాయినాథ్ గంధం,డాక్టర్ మతిన్, ఆర్ బి ఎస్ కే టీం ప్రతినిధులు, నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి, అధ్యాపకులు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**వాంకిడి మార్చ్ 12,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మహారాష్ట్ర నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను అబ్కారి శాఖ అధికారులు బుధవారం పట్టుకున్నారు. అబ్కారి ఇంచార్జ్ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండలంలోని గోయేగాం గ్రామ సమీపంలో వాహానాల తనిఖీలు నిర్వహించగా మహారాష్ట్రకు చెందిన మద్యం బాటిళ్లను చంద్రపూర్ నుంచి గడ్చిరోలి జిల్లాలోని సిర్వంచకు బస్సులో తరలిస్తుండగా పట్టుకున్నారు. రూ.58.970ల విలువ గల 90 ఎమ్ఎల్ దేశీదారు బాటిళ్లు 1010, 2 లీటర్ల రాయల్ స్టాగ్ బాటిళ్లు 11, 2 లీటర్ల ఐబి బాటిళ్లు 1, ఒక లీటర్ ఆఫీసర్స్ చాయిస్ బాటిల్ పట్టుబడ్డాయి. మద్యం స్వాదీనం చేసుకుని అక్రమ మద్యం రవాణకు పాల్పడిన తిరుమల బానయ్య, జ్యోతి దినేష్ కుంబారే, సుమలత కిష్టయ్యలపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ఆబ్కారి శాఖ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్. కానిస్టేబుళ్లు ధన్రాజ్, రజిత పాల్గొన్నారు.



## నూతన వదువరులను ఆశీర్వదించిన శ్రీకాంత్ రెడ్డి

**మావల,మార్చి 12,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని పీఆర్టీయూ ఫంక్షన్ హాల్లో జరిగిన మావల గ్రామానికి చెందిన సుష్టపు చిన్న రాజన్న, లక్ష్మీ దంపతుల కుమారుడు రాజేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి. శ్రీకాంత్ రెడ్డి వెంట మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు,టౌన్ ఉపాధ్యక్షులు రంజిత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడిసేన వెంకట్ రెడ్డి, అట్ల గోవర్ధన్ రెడ్డి, నవీన్ రెడ్డి, వెంకటేష్,దినేష్,నల్ల సుభాష్ రెడ్డి,కుంట భోజన్న తదితరులు పాల్గొన్నారు.



## మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి తహసిల్దార్ సూర్యప్రకాష్

**తిర్యానీ మార్చ్12 సూర్య మేజర్ న్యూస్**

మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తిర్యాణి తహసిల్దార్ సూర్య ప్రకాష్ అన్నారు. బుధవారం రోజున



మండలంలోని గంభీరావుపేట్, ఏదులపాడు, ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడున్న రిజిస్టర్ లతోపాటు స్టోర్ గది, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు చక్కటి విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు తగిన సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయులు ఉన్నారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**చింతలమానేపల్లి, మార్చి 12 సూర్య మేజర్ న్యూస్**



మండలం రవీంద్రనగర్ - 1 గ్రామపంచాయితీలో రూ .35 లక్షల అంచనాతో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సిసి రోడ్డుకు శంకుస్థాపన నిర్వహించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కౌన్సిల్ మెంబర్ మల్లయ్య, సుశీల్, మురళి, మల్లయ్య, రావు, రామయ్య, బాబు మేస్త్రి, పరేష్, గణేష్, భవేశ్, శ్రీనివాస్, నవీన్, సాయి, కమలాకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి చేయూతనిచ్చిన పూర్వ విద్యార్థి

**వాంకిడి మార్చి 12,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ పాఠశాల అభివృద్ధికి ఆ పాఠశాలలో 1990లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థి మండోకర్ దామోదర్ ఆర్థిక చేయూతను అందజేశారు. రూ. 10 వేలు నగదుతో పాటు 20 కూర్చీలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం నటరాజ్ ఆధ్వర్యంలో దామోదర్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజ్, సంతోష్, వెంకట్రావు, రామారావు, కలీముద్దిన్, మమత, కళ్యాణి, సుహాజన్ తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం నూతన పథకాలను ప్రవేశపెట్టి దివ్యాంగుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సమగ్ర శిక్ష,



విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ ద్వారా వారికి స్వయం సమృద్ధి కల్పించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వీటి ద్వారా దివ్యాంగులు తమ దైనందిన జీవితాన్ని సులభతరం చేసుకోవచ్చునన్నారు. భవిత సెంటర్ ద్వారా దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగులు నిత్యజీవితంలో అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఆలింకో సంస్థ సహకారంతో జిల్లాలో అర్హులుగా గుర్తించిన 91 మంది దివ్యాంగులకు సుమారు 7 లక్షల 70 వేల రూపాయల విలువగల 133 ఉపకరణాలు వీల్ చైర్లు, శ్రవణ, దృశ్య, తదితర పరికరాలను కలెక్టర్ అందించారు. ఈ ఉపకరణాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, దివ్యాంగులు నిత్యజీవితంలో అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం పలువురు దివ్యాంగులతో మాట్లాడుతూ వారి బాగోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారికి అందజేసిన పరికరాలను సరిగ్గా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు, ఎంఈ ఓ నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు లింబాద్రి, ప్రవీణ్, దివ్యాంగులు, పోషకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెదులుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రిలోని రోగులకు పౌష్టికాహారం సకాలంలో అందించాలని, సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆస్పత్రి పరిసరాలు, వార్డులు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి, ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఆర్డిఓ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. డివిజన్ స్థాయిలో నెలకొన్న సమస్యలపై వచ్చే దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా నిబంధనల మేరకు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఆర్డిఓ హరికృష్ణ, మండల తహసిల్దార్ జ్యోత్స, డిఏఓ కృష్ణ లతో కలసి బెల్లంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు కొరకు పలు స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్.ఆర్.ఎస్.పై అవగాహన సదస్సు నిర్వహించిన అదనపు కలెక్టర్

**కాగజ్‌నగర్,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ ) దీపక్ తివారీ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులతో 25% ఫీజు డిస్కౌంట్ గురించి మరియు ఎల్ఆర్ఎస్ యొక్క లాభాల గురించి అవగాహన సమావేశం నిర్వహించడం జరిగినది. తదుపరి వెంటనే స్పందించి ముగ్గురు దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ రుసుమును చెల్లించినారు. ఇంకా ఎవరైనా ఎల్ ఆర్ ఎస్ డబ్బులు చెల్లించాలని అనుకుంటే ఈ మార్చి 31 లోగా 25% డిస్కౌంట్‌ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరినారు.ఇట్టి అవగాహనా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.అంజయ్య, టిపిఓ యశ్వంత్ కుమార్ , లైసెన్సు సర్వేయర్స్,మునిసిపల్ సిబ్బంది మరియు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి ఎసిపి ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**బెల్లంపల్లి, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి రూరల్ సర్కిల్లో గల రౌడీషీటర్లను పిలిపించి బెల్లంపల్లి రూరల్ సిఐ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ



సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ అందరూ సత్ప్రవర్తనతో ఉండాలని ఎవరు కూడా లా అండ్ ఆర్డర్ ఇష్యులు చేయకూడదని, ఎటువంటి భూ సెటిల్మెంట్లు, ఎటువంటి పంచాయతీలు చేయకూడదని, భవిష్యత్తులో ఎటువంటి క్రైమ్ లో ఇన్వాల్వ్ అవ్వద్దు అని, ఇన్వాల్వ్ అయితే చాలా సీరియస్ యాక్షన్ తీసుకోబడుతుంది అని చెప్పి వార్నింగ్ ఇవ్వడం జరిగింది. ఏదైనా సమాచారం ఉంటే పోలీసు వారితో షేర్ చేసుకోవాలి. అంతేగాని ఎటువంటి క్రైమ్‌లో ఇన్వాల్వ్ అవ్వద్దు సత్ప్రవర్తన కలిగిన వారు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని చెప్పి ఎవరైతే సత్ప్రవర్తన తోటి కలిగి ఉంటారు వారి సీట్లు తొలగించబడతాయి అని చెప్పి చెప్పటం జరిగింది.

## మొబైల్ సైన్స్ ల్యాబ్ పర్యటనతో విద్యార్థులలో కొత్త అనుభూతి

**పెంచికల్పేట్,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల చెడ్వాయిలో జిల్లా సైన్సు అధికారి కటకం మధుకర్ ఆధ్వర్యంలో సైన్స్ ల్యాబ్ సందర్శించకు తీసుకొని రాగ ఈ సందర్భనలో విద్యార్థులకు వివిధ శాస్త్రీయ ప్రయోగాలను చేయడానికి అవకాశం కల్పించారు. విద్యార్థులు వివిధ శాస్త్ర ప్రాయోగిక అంశాలను నేర్చుకొని, వాటిని స్వయంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా ఆసక్తి పెరిగి, ఆవిష్కరణలు చేసే సామర్థ్యం పెరుగుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.ఉపగ్రహాల పని విధానం, ఉపగ్రహాలు ఎలా పనిచేస్తాయి, వాటి నిర్మాణం, భూకక్ష్యలో వాటి ప్రాముఖ్యత, వాడుకల గురించి స్పష్టమైన వివరణ అందించారు.ఉపగ్రహాల ఉపయోగాలు: వాతావరణ సూచనలు, నావిగేషన్, టెలికమ్యూనికేషన్, భౌగోళిక సమాచారం సేకరణ తదితర అంశాలను వివరించారు.ఎలక్ట్రిసిటీ సర్క్యూట్లు: విద్యార్థులు విద్యుత్ ప్రవాహం ఎలా పని చేస్తుందో తేలికగా అర్థం చేసుకునేలా ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు.ఉద్భవించే జీవకణాలు: మొక్కల మరియు జంతువుల కణాల నిర్మాణాన్ని వివరణాత్మకంగా వివరించారు.గణిత పునాదులు: గణిత తత్వాలు, అనువర్తనాలను స్పష్టంగా నేర్చుకునేలా పాఠాలు అందించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పుస్తకాలలో చదివిన శాస్త్రీయ అంశాలను ప్రత్యక్షంగా చూసి, అనుభవించి, మరింత అవగాహన పెంచుకున్నారు.అని ఉపాధ్యాయ లు అన్నారు ఈ తరహా శాస్త్రీయ ప్రదర్శనలు విద్యార్థుల్లో పరిశీలన, విశ్లేషణా నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయి. శాస్త్ర విజ్ఞానం మాత్రమే కాకుండా, సాంకేతికత, గణిత శాస్త్రాలపై అవగాహన పెరగడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం సహాయపడింది.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి రమేష్ బాబు హాజరై విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ఉపాధ్యాయులు టీ. రాకేష్, సుమిత,రాజ కమాలకర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కటుకం మధుకర్ (జిల్లా సైన్స్ అధికారి) కి ఉపాధ్యాయ లు విద్యార్థులు అభినందనలు.తెలిపారు.




## ఆర్కె 8 గనిని సందర్శించిన కోల్ కంట్రోల్ అధికారులు

**శ్రీరాంపూర్ సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలో మూత పడిన ఆర్కె 8 గనిని జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ఓ ఎస్ డి కోల్ కంట్రోల్ నాగపూర్ రీజియన్ సందీప్ ఎస్ పరాంజ పే ఓ ఎస్ డి, కోల్ కంట్రోల్ కొత్తగూడెం రీజియన్ డివి సుబ్రమణ్యం, జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా మూతపడ్డ ఆర్కె 8 గని పరిసర ప్రాంతాల్లో చేపట్టిన పర్యావరణ పనులు పరిశీలించారు. గనిలో నాటిన మొక్కలను,ఎదిగిన వృక్షాలను చూశారు. పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న నీటి నిర్వహణ, మృత్తిక సంరక్షణ చర్యలు వాటి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రక్షణ కంచేలను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. మూసి వేయబడిన ఆర్కె 8 గని ముఖద్వారాలను, మూసి వేయబడిన ఎయిర్ షాఫ్ట్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అంతకుముందు జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ అధికారులకు శ్రీరాంపూర్ ఏరియాకు సంబంధించిన అన్ని వివరాలను పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం ఎన్. సత్యనారాయణ, ఆర్కె 7 గ్రూప్ ఏజెంట్ కె. రాజేందర్, కార్పొరేట్ అడిషనల్ మేనేజర్ ఎన్విరాన్మెంట్ వి. తిరుపతి, అడిషనల్ మేనేజర్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ కార్పొరేట్ జి. బాబ్జి, కార్పొరేట్ డివైఎస్ఎస్ఓ




ప్రాజెక్టు ప్లానింగ్ ఎం. శేఖర్, మేనేజర్ ఆర్కె 7 జే. తిరుపతి, ఎస్టేట్స్ మేనేజర్ కె. వరలక్ష్మి, మేనేజర్ ఫారెస్ట్ బి. చంద్రమణి, ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ బి. హనుమన్ గౌడ్, సీనియర్ సర్వే అధికారి ఏ. కిరణ్ కుమార్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ మేఘన, ఆర్కె 7 గని ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ ఎం. జగదీశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల పుస్తక పరిచయం

**ముధోల్,మార్చ్ 12,సూర్య మేజర్ న్యూస్**

ముదోల్ మండల కేంద్రంలోని రబింద్ర ఉన్నత పాఠశాలలో ప్రముఖ కవులు జాదవ్ పుండలిక్ రావ్ రచించిన తెలంగాణ ఉద్యమకారులు అనే పుస్తక పరిచయం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ పుస్తక పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముధోల్ సబ్ ఇన్స్పెక్టర్ సంజయ్,గురుకృపా ఒకేషనల్ కళాశాల డైరెక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,కవులు బసవరాజు, రెడ్ల బాలాజీ,పాత్రికేయులు శ్రీనివాస్,ఉద్యమకారులు దిగంబర్,అజయ్,చంద్రకాంత్,సాయి ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు తెలంగాణ చరిత్రను,తెలంగాణ ప్రజల పోరాటపటిమను,మేధావుల త్యాగాలను వివరించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో జరపడం చాలా అదృష్టమని, తెలంగాణ ఉద్యమకారులను పుస్తక రూపంలో అందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం అతిథులను పాఠశాల యాజమాన్యం,కరస్పాండెంట్ పోతన్న యాదవ్,రాజేందర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## బెల్లంపల్లిలో ట్రాఫిక్ సమస్య నివారణకు తక్షణ చర్యలు

### - ట్రాఫిక్ కానిస్టేబుళ్లను నియమిస్థాం.

### - మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్.

**బెల్లంపల్లి, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలో రోజురోజుకు జనాభా పెరగడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్న దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణకు తక్షణ చర్యలు చేపడుతున్నట్టు మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ తెలిపారు. బుధవారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని మెయిన్ బజార్ లో అంబేద్కర్ చౌరస్తాను పరిశీలించారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్నందున చౌరస్తా తో పాటు మెయిన్ రోడ్డు, ముఖ్య కూడళ్లలో ప్రధాన రహదారి పై వ్యాపారులు వాహనాలు పార్కింగ్ చేయకూడదని, ప్రధాన రహదారికి ఇరు వైపుల ఐదుమీటర్ల దూరం వరకు ఎలాంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్యను ఆదేశించారు. అంబేద్కర్ చౌరస్తా లో,ఇతర రద్దీ కూడళ్ళ లో ట్రాఫిక్ పోలీసులను నియమిస్తున్నట్టు డీసీపీ తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. తదుపరి బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులు, కేసుల నమోదు తీరును పరిశీలించారు. పట్టణంలో బార్‌లు, వైన్ షాపుల్లో ఘటనలు జరుగుతున్న దృష్ట్యా సమయానికి అవి మూసివేసేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.హెూలీ, రంజాన్ పండుగ సందర్భంగా రౌడీమూకలు ఎలాంటి గొడవలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పండుగలు ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. డిసిపి వెంట బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, వన్ టౌన్ ఎస్సై నరేష్ వున్నారు.

## అభివృద్ధికి ఆటంకంగా మారిన అటవీశాఖ నిబంధనలు

**దస్తురాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని దేవునిగూడెం గ్రామ అభివృద్ధికి అటవీ నిబంధనలు శాపంగా మారాయని గ్రామస్థులు ఆగ్రహంతో కెసిఆర్ హరితవణంలోని 60 మొక్కలను నరికివేశారు. చెట్ల నరికివేస్తున్న విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులను



అక్కడినుండి వెళ్లగొట్టారు.ఇదే విషయంపై గ్రామస్తులను అడగగా గ్రామానికి రోడ్డు సౌకర్యం కొరకు, నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణం కొరకు, గ్రామ అభివృద్ధి చేయడానికి అటవీ నిబంధనలు అడ్డంగా మారాయని అన్నారు. ఘటన స్థలానికి ఎస్ఐ శంకర్ దీనికి గల కారణాలను గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు.దీనిపై ఎఫ్ఆర్ఓ గీతారాణిని వివరణ కోరగా అభివృద్ధి కొరకు అటవీ శాఖ అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని,అటవీ నిబంధనలను మేము మార్చలేము అని అవి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాలని తెలిపారు.

## పోస్టల్ బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**సోన్, మార్చి 12 సూర్య మేజర్ న్యూస్:**

పోస్టల్ బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పోస్టల్ జిల్లా మేనేజర్ సిరిసిల్ల కళ్యాణ్ అన్నారు. మండలంలోని పాక్ పట్ల గ్రామంలో బుధవారం రైతులకు పోస్టల్ బ్యాంకింగ్ అకౌంటులను తీయించారు. అన్ని ప్రభుత్వ సబ్సిడీలకు, ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలకు పోస్టల్ బ్యాంకింగ్ ఖాతా ఉపయోగపడుతుందని, పోస్టల్ బ్యాంకింగ్ లో బీమా సౌకర్యం కూడా ఉంటుందని, భీమ ప్రీమియం 520 రూపాయల నుండి 750 రూపాయల వరకు చేసుకోవచ్చని అన్నారు. ఈ పోస్టల్ బ్యాంకు లో బీమా చేసుకున్న వ్యక్తి, ప్రమాదవశాత్తు మరణిస్తే, అంగ వైకల్యం ఏర్పడితే 50 లక్షల వరకు భీమ పొందవచ్చని, మెడికల్ ఖర్చుల కొరకు కూడా ఈ సంస్థ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ నందు ఖాతా తెరవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ అశోక్, షహనాజ్, ఆర్గనైజర్లు పవన్, పుష్పలత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## జిమ్ పోటీలో సత్తా చాటిన జీకే ఫిట్నెస్ హబ్

**మందమర్రి, మార్చ్ 12 సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల నస్పూర్ లో నిర్వహించిన జిమ్ పోటీలో అంకితభావంతో కూడిన జికే ఫిట్నెస్ హబ్ శిక్షకులు, విష్ణు, తేజ లు అద్భుతమైన ప్రతిభ కనబరిచి, పలు విభాగాలలో బహుమతులు సాధించారని ఫిట్నెస్ హబ్ నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్లో నిర్వహించిన జిమ్ పోటీలలో విష్ణు బరువు విభాగంలో 1వ స్థానం, మిస్టర్ మంచిర్యాలలో రెండోవ స్థానం, ఛాంపియన్స్ ఆఫ్ ఛాంపియన్స్ లలో అదిలాబాద్ నుండి రెండో స్థానం సాధించారని, అదేవిధంగా తేజ జూనియర్ విభాగంలో 9వ స్థానం సాధించారన్నారు. అలాగే రూ. 6 వేల రూపాయల ప్రైజ్ మనీ కూడ గెలుచుకున్నారని తెలిపారు. విష్ణు, తేజ ఇద్దరి కృషి అంకితభావం పట్ల తాము చాలా గర్వపడుతున్నామని తెలిపారు, ఈ విజయాలు అందరికీ స్ఫూర్తినిస్తాయన్నారు. ఈ సందర్భంగా విష్ణు, తేజ లను నిర్వాహకులు అభినందించారు.

## వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు ప్రారంభం

**మందమర్రి, మార్చ్ 12, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి పాఠశాల మైదానంలో నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను సింగరేణి అధికారులు, ఏఐటీయూసీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సివిల్ ఇంజనీర్ జయ ప్రకాష్, బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు పాల్గొని కొబ్బరి కాయలు కొట్టి బుధవారం పనులను ప్రారంభించారు. గత నెల జిఎం తో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో వాకింగ్ ట్రాక్ పాతది పూర్తిగా చెడిపోయిందని, నూతనంగా నిర్మాణం చేపట్టాలని ఏఐటీయూసీ నాయకుల ప్రతిపాదన మేరకు జిఎం వెంటనే ఒప్పుకొని పనులు ప్రారంభించినందుకు గాను జనరల్ మేనేజర్ జి దేవేందర్ కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ భీమ నాధుని సుదర్శన్, సివిల్ అధికారి రాకేష్, వాకర్స్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, మైదానం ఇన్చార్జి నస్పూరి తిరుపతి, కాంట్రాక్టర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలను బూతులు తిట్టిన ఫారెస్ట్ అధికారిపై పోలీసులకు ఫిర్యాదు

**కాగజ్ నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్నగర్ మండలం దరిగం ఫారెస్ట్ చెక్ పోస్ట్ కెనాల్ దగ్గర ప్రభుత్వ ఆదేశాల మేరకు బట్టుపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడం జరిగింది.పనిచేస్తున్న సందర్భంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవి



వచ్చి మహిళా కూలీలు అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ దౌర్జన్యం చేస్తూ కూలీల యొక్క వాహనాల చాబిలు గుంజుకుని మిమ్మల్ని ఎవరు పనికి పెట్టారు, ఎక్కడ నుంచి వచ్చారు ఎక్కడి నుంచి వచ్చారో అక్కడికే వెళ్లిపోండి, ఎక్కువ తక్కువ చేస్తే మీ కాళ్లు విరగొడతాను, మీ మీద కేసులు పెడతాను అని దౌర్జన్యంగా మాట్లాడి వెళ్లిపోవడం జరిగింది.ఉపాధి కూలీలు అందరు కలిసి బూతులు తిట్టిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవి మీద స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

## కన్నుల పండుగ మల్లన్న కళ్యాణం

**తిర్యాణి మార్చ్ 12 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలోని కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం లో స్వయంభుగా వెలసిన కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. స్థానిక గంభీరావుపేట ఒగ్గు పూజారులచే మంగళవారం నుంచి మల్లన్న కళ్యాణ కార్యక్రమానికి సంబంధించి పూజలను కొనసాగించి బుధవారం ఉదయం మల్లన్న కళ్యాణాన్ని అట్టహాసంగా నిర్వహించారు. మండలంలోని ప్రజలంతా అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి ముక్కులు చెల్లించుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జువ్వాజి అనిల్ గౌడ్, తాసిల్దార్ సూర్య ప్రకాష్ డిప్యూటీ తాసిల్దార్ వంశీకృష్ణ ఎంపీడీవో మల్లేష్ లు కళ్యాణానికి హాజరరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాపు సంఘ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు మార్క శంకర్ గౌడ్, కాపు సంఘ నాయకులు బొల్లం వెంకటేశం, బుర్ర మధుకర్, బొల్లం శంకర్ చిత్తారి సత్తయ్య, తోట లచ్చన్న, బొల్లం బాపు, స్వామి, చిత్తారి రాజన్న,రాజేశం పులి శెట్టి సత్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.




# స్త్రీనిధి రుణాలను 100 శాతం రికవరీ చేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

ఆసిఫాబాదు,సూర్య మేజర్ న్యూస్ :

మహిళా సంఘాల అభివృద్ధిలో భాగంగా అందించే స్త్రీ నిధి రుణాలను 100 శాతం రికవరీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు కలిసి ఎ. పి. ఎం., సి. సి.లు, మెప్మా సిబ్బందితో స్త్రీ నిధి రుణాల రికవరీ, నూతన రుణాలు జారీ, ప్రమాద బీమా, బ్యాంకు లింకేజీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి నెలాఖరుకల్లా స్త్రీ నిధి రుణాల రికవరీ, ఓవర్ డ్యూస్ రికవరీ 100 శాతం పూర్తి చేసే విధంగా అధికారులు మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కువ స్త్రీ నిధి రుణాల బకాయి కలిగిన సంఘాల సభ్యులతో సమావేశాలు నిర్వహించి సంఘాల మనుగడపై వివరించాలని, 100 శాతం రుణాలను తిరిగి చెల్లించిన సంఘాలకు నూతన రుణాలు అందించాలని తెలిపారు. సంఘాలలో సభ్యులు ప్రతి ఒక్కరు ప్రమాద బీమాకు ప్రీమియం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు 100 శాతం బ్యాంకు లింకేజీలు పూర్తి చేయాలని తెలిపారు. ఈ అంశాల నిర్వహణకు కార్యచరణ రూపొందించాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రణాళికాబద్ధంగా



చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇది నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండలాల వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, మెప్మా ప్రాజెక్టు అధికారి మోతిరామ్, సంబంధిత అధికారులు, స్త్రీ నిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు ప్రతినిధి,మార్చి 12,సూర్య మేజర్ న్యూస్ :**

వివిధ భూ సమస్యలపై ధరణి పోర్టల్లో అందిన దరఖాస్తులలో పెండింగ్ ఉన్నవాటిని త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు




తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, అన్ని మండలాల తహసిల్దార్లతో ధరణి (భూభారతి)లో వచ్చిన సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తు ఫైల్ వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్, రాజస్వ మండల అధికారి లాగిన్లలో ఉన్న ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ధ్రువీకరణ పత్రాల కొరకు వచ్చే దరఖాస్తులను నిబంధనలకు లోబడి త్వరగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్. ఆర్. ఎస్. దరఖాస్తుల పై ప్రతిరోజు సమక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పడిగేల భూమన్న

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మార్కెట్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారిచేసింది. మార్కెట్ కమిటీ చైర్మెన్ గా కడం మండలం బెల్లల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పడిగేల భూమన్నను నియమించారు. వైస్ చేర్మెన్ గా ఖానాపూర్ కు చెందిన అబ్దుల్ మజీద్ ను నియమించారు .వీరితో పాటు మరో 16 మందిని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గా నియమించారు. డైరెక్టర్లు గా నియమితులైన



వారిలో నాగవత్ పుల్యానాయక్, సోమరెడ్డి, నారాయణ రెడ్డి, దాతుర్క గంగాధర్, సాగి అశోక్ రావు, దండుగుల యాదగిరి, తోకల మహేందర్, ఊరే జలజ, అద్వాలా చిన్న రాజన్న, లక్కవత్తుల నారాయణ, తొడసం విట్టల్, గంప దయాకర్, కట్కమ్ శేఖరయ్యతో పాటు మండల ప్యాక్ చేర్మెన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఖానాపూర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి సభ్యులుగా ఉన్నారు.

## సింగరేణిలో కొత్త గనులతోనే సంస్థ మనుగడ

**శ్రీరాంపూర్ సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఆర్పి 3 గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణిలో కొత్త గనులు వస్తేనే సంస్థ మనుగడ కొనసాగుతుందని అందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను నూతన బొగ్గు బ్లాక్‌ల వేలంపాటలో పాల్గొనేందుకు అనుమతిని ఇవ్వాలన్నారు. సింగరేణిలో ఇంకో 10 సంవత్సరాలు చాలా గనులు మూతపడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన బొగ్గు గనుల చట్టం ప్రకారం కొత్త గనులు కావాలంటే సింగరేణి సంస్థ వేలంపాటలో పాల్గొని నూతన గనులను దక్కించుకోవడం ద్వారానే సింగరేణి సంస్థ మనుగడ కొనసాగుతుందన్నారు.అదేవిధంగా సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు గత5 సంవత్సరాల నుండి స్ట్రక్చర్ సమావేశాలు లేకపోవడంతో కార్మికుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని,తాము గెలిచిన వెంటనే యాజమాన్యంతో మాట్లాడి స్ట్రక్చర్ సమావేశం, జెసిసి సమావేశాలు ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. దీనిపై కూడా కొన్ని కార్మిక సంఘాలు విమర్శలు చేయడం సరైనది కాదన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్మికుల ముఖ్య సమస్య అయిన అలవెన్స్‌పై ఆదాయ పన్ను చెల్లింపు, సొంత ఇంటి పథకం అమలు, మారు పేర్లతో విజిలెన్స్ బాధితుల డిపెండెంట్ ఉద్యోగాలు, ఏదైనా కారణాల చేత డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని మైనింగ్ టెక్నికల్, సూపర్వైజర్లకు అండర్ గ్రౌండ్ మెడికల్ అండ్ ఫీట్ అయితే సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని కోల్ ఇండియాకు సంబంధం లేకుండా 11 రకాల అలవెన్స్ పెంచుటకు యాజమాన్యాన్ని ఒప్పించామన్నారు.భవిష్యత్తులో కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తామని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు చంద్రమోహన్, బద్రి బుచ్చయ్య, అడ్డు శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి మురళి చౌదరి, దాడి రాజయ్య, తవటం మల్లేష్, ఆదేపు సురేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సన్మాన సభ

**వాంకిడి మార్చి 12,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఎంఈవో మనుకుమార్, నోడల్ అధికారి రాథోడ్ శుభాష్, పదోన్నతులపై వెళ్లిన హెచ్ఎం వెంకట రాజయ్యలకు బుధవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు.మండలంలో విద్యాభివృద్ధికి వారు అందిచిన సేవలను కొనియాడారు.శాలువలతో ఘనంగా సన్మానించారు. ప్రస్తుత మండల విద్యాధికారి శివచరణ్ కుమార్, కాంప్లెక్స్ హెచ్ఎంలు నటరాజ్, ప్రభోద్ కుమార్,ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.